క్లుప్తంగా

కులగణనపై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్డీ

గోస్పాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కులగణనపై మంగళవారం ఈఓఆర్డీ అనసూయ ఆధ్వర్యంలో శిక్షణ సమావేశం నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి కులగణనపై టీవీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి ఇంటింటికీ వెళ్లి కులగణన చేపట్టాలని ఆదేశించిందన్నారు. వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో వలంటీర్లు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

నంద్యాల(న్యూటౌన్): జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బాలా అకాడమీ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ మాధవీలత, రవీంద్రనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సురేష్ సోమవారం తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కూకట్‌పల్లి నారాయణదాస్ కల్యాణ మండపంలో ఈనెల 19న జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అండర్–10 విభాగంలో భూమా నాగజ్వలిత్‌రెడ్డి, షేక్ అబుబకర్ సిద్ధిక్, అండర్–11 విభాగంలో కె.తిరుమలేష్, అండర్–12లో షేక్ అల్ఫాస్, జునైత్, ముల్లారెహాన్ బంగారు పతకాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులు, కరాటే మాస్టర్ మహేష్, రామకృష్ణయాదవ్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

బీమా తక్షణసాయం అందజేత

శిరివెళ్ల: గోవిందపల్లెకు చెందిన రవికుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం మృతుడి భార్య వెంకటమ్మకు వైఎస్సార్ బీమా తక్షణం సహాయం కింద రూ.10 వేల నగదును సర్పంచు మరియమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి అందజేశారు. ఎంపీటీసీ స్వాతి, పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో ప్రయోజనం



వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గోస్పాడు: సేంద్రియ వ్యవసాయ విధానంతో రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కృషిజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె శాస్త్రవేత్తలు అన్నారు. మండలంలోని జిల్లెల్ల గ్రామంలో సోమవారం రైతు బాలమద్దిలేటి సేంద్రియ విధానం ద్వారా సాగుచేసిన వరి పొలాన్ని శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, రవిగౌడ్ సోమవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ విధానం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, తద్వారా ఆర్థిక భారం ఉండదన్నారు. రసాయనిక ఎరువు, పురుగు మందులు వాడకం వల్ల సాగు భూములు సారవంతం తగ్గే అవకాశం ఉందని, అలాగే వాటి వల్ల మానవాళి విషతుల్యమైన ఆహారం అందుతుందన్నారు. అనంతరం వరి పైరులో అనుసరించాల్సిన పద్ధతులు, జీవామృతం తయారీపై రైతుకు అవగాహన కల్పించారు.

శారీరక దారుఢ్యం కోసం 'ఫిట్ ఇండియా'

నంద్యాల(న్యూటౌన్): విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంచి మానసికోల్లాసాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ఫిట్ ఇండియా స్కూల్ వీక్ పేరుతో వారోత్సవాలను నిర్వహిస్తుందని డీఈఓ సుధాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. క్రీడలతో పాటు యోగా, ధ్యానం, నైపుణ్యం, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, మేధో వికాసం పెంచే ఉద్దేశంతో సోమవారం నుంచి ఆరు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను విద్యాశాఖ ఏర్పాటు చేసిందన్నారు. షెడ్యూల్ ప్రకారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలో ఫిట్ ఇండియా స్కూల్ వారోత్సవాలను నిర్వహించాలని డీఈఓ ఆదేశించారు. వారోత్సవాల నిర్వహణను పర్యవేక్షించాలని డీవైఈఓలు, ఎంఈఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

నంద్యాల(న్యూటౌన్): స్థానిక బాలికోన్నత, చాపిరేవుల పాఠశాలల్లో బాలికలకు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ తిరుపతిరావు, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చైల్డ్ లైన్ నంబర్ 1098కు తెలియజేయాలని సూచించారు. వరల్డ్ విజన్ ఇండియా నంద్యాల ప్రాజెక్టు ఆఫీసర్ తిరుపతిరావు, శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, రత్నకుమారి, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు చేసిన మేలును వివరిద్దాం

నంద్యాల(అర్బన్): ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సర్పంచ్ బావమ్మ తెలిపారు. మండలంలోని కానాల గ్రామ సచివాలయం–1 పరిధిలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్నాలలో భాగంగా గ్రామంలోని 7,853 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ. 18.15 కోట్ల సంక్షేమ ఫలాలు అందాయన్నారు.. వాటికి సంబంధించిన డిజిటల్ బోర్డును గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, నాయకులు విజయశేఖరరెడ్డి, జగదీశ్వరరెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

దొర్నిపాడు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు చేకూర్చిన లబ్ధిని, లబ్ధిదారులకు ప్రభుత్వం చేసిన మేలును వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని యాదవ కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో సర్పంచ్ శివరామిరెడ్డి అధ్యక్షతన జేసీఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.12.54 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు పల్లె శివశంకర్ రెడ్డి, కిశోర్, విజయరాణి, పీఎస్ శ్రీనివాసులు, ఎంపీటీసీ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

శిరివెళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కాపీ కొడుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం గోవిందపల్లెలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. ఎంపీపీ నాయక్ వసీం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, సర్పంచు మరియమ్మ,



గోవిందపల్లెలో సంక్షేమ పథకాల లబ్ధిపై మహిళ నుంచి వివరాలు సేకరిస్తున్న దృశ్యం

ఉప సర్పంచు ఇందూరి శేషారెడ్డి, నాయకులు ముజాఫర్, ఎరికలరెడ్డి, సచివాలయ కన్వీనర్లు గంగదాసరి పుల్లారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాజు, కేశాలు, స్వాతి, చెన్నమ్మ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి రూ.65 కోట్లు..

నాలుగున్నర ఏళ్లల్లో గోవిందపల్లెలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ.65 కోట్ల వెచ్చించిందని ఎంపీపీ నాయక్ వసీం తెలిపారు. సోమవారం గోవిందపల్లెలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మాయలూరు గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును సర్పంచ్ జనపాల సాయిరెడ్డి, ఉప సర్పంచ్ తాతిరెడ్డి శివలక్ష్మమ్మతో కలిసి ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో సంక్షేమం, అభివృద్ధి పనుల కోసం రూ. 19,55,42, 202 ఖర్చు చేసింది. 4,449 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.13,21,98,442 ప్రత్యక్షంగా వారి వ్యక్తిగత ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. పరోక్షంగా 1,418 మందికి రూ 2,55 ,93,7 16 అందజేసిందని వివరించారు. మండల బూత్ కన్వీనర్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నాయకులు రామసుబ్బారెడ్డి, రేనాటి నరసింహారెడ్డి, మండల పరిషత్ పరిపాలనాధికారి పార్థసారథి, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు పాల్గొన్నారు.

నంద్యాల(సిటీ): పట్టణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని 8వ వార్డు కౌన్సిలర్ తోహిద్ అన్నారు. సోమవారం స్థానిక బాల్కొండహాల్‌లో వార్డుకు పోదాం కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వార్డు పరిధిలో గత నాలుగున్నరేళ్లుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వార్డులో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద రూ.15.37కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.5.31కోట్లు, మొత్తం 8వ వార్డులో ఏకంగా రూ.20.68 కోట్ల పైగా లబ్ధి చేకూర్చామన్నారు.కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, పడకండ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రుద్రవరం: అభివృద్ధి,సంక్షేమంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేష్, మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని కోటకొండలో నోడల్ అధికారి శ్రీనివాసశర్మ, సచివాలయ నోడల్ అధికారి షాహినూర్, గ్రామ సర్పంచు డేగాని వెంకటేష్ అధ్యక్షతన సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వివిధ సంక్షేమ పథకాలు, గ్రామంలో చేసిన అభివృద్ధికి సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సభలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే కాలనీలకు వెళ్లి ప్రభుత్వ పని తీరును వివరిస్తూ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు రామకృష్ణ,పవన్,జయరాముడు ఉన్నారు.

గోస్పాడు: ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూరిందని ఎంపీపీ ఆర్థర్ సైమాన్ అన్నారు.



నల్లగట్లలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పసురపాడులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండలంలోని పసురుపాడు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం సోమవారం ఈఓఆర్డీ అనసూయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు రూ.21.42 కోట్లను సంక్షేమ పథకాల కింద అందించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

పేదల బలమే వైఎస్సార్‌సీపీ

ఆళ్లగడ్డ: పేదల బలమే వైఎస్సార్ సీపీ అని ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం రూరల్ మండలం నల్లగట్లలో జరిగింది. ముందుగా గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీఓ మహబూబ్ ఖాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగున్నరేళ్లలో రూ.21,25,99,500 కోట్ల లబ్ధి జరిగిందని వివరించారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మండల జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణలతో కలిసి ఎగురవేశారు. నాయకులు భాస్కర్ రెడ్డి, విజయచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, మద్దిలేటి ఉన్నారు. అలాగే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి హాజరై బుక్‌లెట్‌లు విడుదల చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్‌రసూల్, నల్లాపల్లె రఘు, నజీర్, బీరువాల బాషా ఉన్నారు.



క్రిష్టపాడులో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాయలూరులో సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు



నంద్యాలలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



కోటకొండలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన దృశ్యం



కానాలలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్, అధికారులు

స్పందన వినతులను సత్వరమే పరిష్కరించండి

నంద్యాల: జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో 165 వినతులు అందాయన్నారు.



వినతులు స్వీకరిస్తున్న డీఈఓ పుల్లయ్య

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

బొమ్మలసత్రం: నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌లోనున్న దుకాణదారులు ప్రయాణికులకు అధికధరలకు విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని తూనికలు కొలతల శాఖా అధికారి జిలానీ బాషా హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు తినుబండారాలను విక్రయిస్తున్న పవన్ బేకరి, వీకేఎస్ డ్రింకింగ్ వాటర్, ప్రహ్లద కూల్‌డ్రింక్ షాప్‌లకు రూ. 7 వేల చొప్పున జరిమానా విధించామన్నారు. ఇన్‌స్పెక్టర్ అనిత పాల్గొన్నారు.



బస్టాండ్‌లో దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

27న కార్తీక శివోత్సవం



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్

నంద్యాల(వ్యవసాయం): స్థానిక ప్రథమనందీశ్వర ఆలయంలో ఈనెల 27వ తేదీన కార్తీక శివోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, జెడ్పీటీసీ గోపవరం గోకుల కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక బైటిపేట ఆంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. లోక కల్యాణం కోసం కార్తీక పౌర్ణమి రోజున శృంగారం ఆత్రేయ ఆచార్యుల ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఉదయం చతుర్వేది పఠనం, గణపతి పూజ, మహారుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణం, జ్వాలా తోరణం, లక్ష దీపోత్సవాన్ని ఉంటుందన్నారు.

సహకార సంఘాల అభ్యున్నతికి ప్రాధాన్యం

నంద్యాల(సెంట్రల్): సహకార సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జిల్లా సహకార శాఖాధికారి (డీసీఓవో) వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టెక్కె మార్కెట్‌యార్డులో శిల్పా మహిళా పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షురాలు పి.నాగిని రెడ్డి అధ్యక్షతన 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. సమావేశంలో నాగినిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే సహకార సంఘాలు పురోగతి సాధించాయన్నారు. రుణాల పంపిణీతో పాటు చెల్లింపుల్లోనూ శిల్పా మహిళా సహకార్ ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. అనంతరం సంఘం సభ్యులకు రూ.16 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. జిల్లా కో–ఆపరేటివ్ అధికారి వెంకటకృష్ణయ్య, ఎడ్యుకేషన్ అధికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.



మహిళకు చెక్కు అందజేస్తున్న డీసీఓ వెంకటసుబ్బయ్య, నాగినిరెడ్డి

గంటలో ఆభరణాల రికవరీ

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని రెవెన్యూ క్వార్టర్స్‌కు చెందిన వృద్ధురాలు ఆటోలో పోగొట్టుకున్న 14.5 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు గంట వ్యవధిలో రికవరీ చేశారు. వన్‌టౌన్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని రెవెన్యూ క్వార్టర్స్‌కు చెందిన గుండా సుబ్బరత్నమ్మ సోమవారం బాలాజీ కాంప్లెక్స్‌లోనున్న తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి ఆటోలో బయలుదేరింది. ఆటోలో తాను తెచ్చుకున్న చీరల బ్యాగుతో పాటు బంగారు ఆభరణాలతో పాటు రూ. 8900 నగదును మరో బ్యాగుతో బాలాజీ కాంప్లెక్స్‌కు చేరుకుంది. అక్కడ తొందరపాటులో చీరల బ్యాగును తీసుకుని బంగారు, నగదు ఉన్న బ్యాగును మరిచిపోయి దిగిపోయింది. ఇది గమనించని ఆటో డ్రైవర్ వెంకటేశ్వర్లు భోజనం చేసేందుకు మూలసాగరంలోని తన ఇంటికి వెళ్లిపోయాడు. బంగారు, నగదు ఉన్న బ్యాగు కనిపించకపోవటంతో బంధువుల సహాయంతో వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తక్షణమే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి మూలసాగరంలోని ఆటో డ్రైవర్ ఇంటి వద్దకు వెళ్లారు. పోలీసులు ఆటోలో పరిశీలించగా బంగారంతో ఉన్న బ్యాగును గుర్తించారు. బంగారం, నగదు అలాగే ఉండటంతో బాధితురాలు ఊపిరిపీల్చుకుంది. సీఐ, ఎస్ఐ సుబ్బిరామిరెడ్డిని వారు అభినందించారు.



పోయిన సొమ్మును అందిస్తున్న సీఐ, ఎస్ఐ

సంక్షేమ సారథిని మరోసారి దీవించండి

రుద్రవరం: నాలుగున్నరేళ్లుగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని శ్రీరంగాపురంతో పాటు ఆ గ్రామ సచివాలయ పరిధిలోని డీ.కొట్టాల, టీ.కొట్టాల గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఆయనకు నాయకులు, స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉదయం నుంచి రాత్రి వరకు విరామం లేకుండా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు, చేకూరిన లబ్ధి, పాలనతీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో వివిధ పథకాల ద్వారా నాలుగున్నరేళ్లలో ప్రతి కుటుంబానికి రూ. లక్ష నుంచి రూ.4లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. రాబోయే కాలంలో పథకాలు కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కొందరు సీసీ రోడ్లు,విద్యుత్ సౌకర్యం వంటివి కల్పించాలని కోరగా.. చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కొందరు ఇళ్ల స్థలాలు, మరి కొందరు కొత్తగా గృహాలు మంజూరు చేయించాలని కోరగా ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. అనంతర డీ.కొట్టాల గ్రామానికి చెందిన చిన్న పక్కీరమ్మ అనే మహిళకు ప్రభుత్వం అందజేసిన అనిమల్ హెల్త్ కార్డును అందజేశారు.తహసీల్దారు రవీంద్ర ప్రసాదు, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, ఏఈలు వెంకటరాముడు, రాఘవేంద్రారెడ్డి, ప్రమోద్,ఏపీఓ ప్రతాప్,ఏపీఎం కల్పలత, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గందం రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి,కన్వీనర్ నాగేష్, ఎంపీపీ బాలస్వామి,సింగిల్‌విండో అధ్యక్షుడు నాగేశ్వరెడ్డి,సర్పంచు నరసింహారెడ్డి, నాయకులు ఎర్రం నర్సిరెడ్డి, నరసింహా రెడ్డి, రమణా రెడ్డి, కాంతారెడ్డి, మోహన్, మధు, పామన్న, రమణ, బైరి శంకర్ పాల్గొన్నారు.



డీ.కొట్టాలలో లబ్ధిదారుడికి ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల(న్యూటౌన్): అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ పీడీకి సోమవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. నాయకులు పి.సుంకయ్య, శ్రీనివాసులు, ఏసురత్నం, తిరుపాలమ్మ, బాలవెంకట్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు 62 ఏళ్లకు రిటైర్‌మెంట్ వయస్సు పెంచాలని, వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 20 నుంచిడిసెంబర్ 7వ తేదీ వరకు దశల వారిగా కార్యక్రమాలు చేపడతామన్నారు. డిసెంబర్ 8వ తేదీన అంగన్‌వాడీ కేంద్రాలు బంద్ చేస్తున్నట్లు చెప్పారు.

అలరించిన హరికథ

నంద్యాల(వ్యవసాయం): స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం సాయంత్రం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా నిర్వహణాధికారి మల్లు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ధార్మిక సప్తాహంలో భాగంగా ఏర్పాటు చేసిన హరికథ గానం అలరించింది.

శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు

నంద్యాల(వ్యవసాయం): కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శైవ క్షేత్రాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రథమనంది, సోమనంది, బ్రహ్మనందీశ్వర ఆలయం, నాగనంది, నాగలింగేశ్వరస్వామి, కాశికాంబ చంద్రశేఖర, సంజీవనగర్ రామాలయం తదితర దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల్లో ఆకాశ దీపాన్ని వెలిగించి పూజలు చేశారు.

ఆళ్లగడ్డ: కార్తీక సోమవారం సందర్భంగా నియోజకవర్గంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామునుంచే మహిళలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణ శివారులోని కాచింతల దేవాలయం, పట్టణంలోని అమృత లింగేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రాత్రి కార్తీక దీపాలు వెలిగించారు.



సంజీవనగర్ రామాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

హాస్టళ్లను పర్యవేక్షించండి

నంద్యాల(న్యూటౌన్): ప్రభుత్వ హాస్టళ్లను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డీఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ కొణిదెల ఎస్సీ బాలుర హాస్టల్‌లో వార్డెన్ విధులు నిర్వర్తించడం లేదన్నారు. ఆన్‌లైన్‌లో విద్యార్థుల సంఖ్యను ఎక్కువ చూపి తప్పుడు బయోమెట్రిక్‌ను వేస్తూ మెస్, కాస్మోటిక్ బిల్లులను స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే.. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజులను చెల్లించాలని పీడీఎస్‌యూ అధ్యక్షుడు రఫీ కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు మౌలాలి, మాదాల శ్రీనివాసులు కోరారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

రుద్రవరం: స్థానిక గ్రంథాలయం పరిధిలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు చేపట్టిన వారోత్సవాలు ముగిశాయని గ్రంథాలయ అధికారి శౌరెడ్డి తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక మెయిన్,జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు చిత్ర లేఖనం,మ్యూజికల్ చైర్స్,వ్యాసరచన,పరుగు పోటీలు,మత్తు పదార్థాల వినియోగం వాటి వల్ల కలిగే అనర్థాలపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు హెచ్‌ఎంలు సుబ్బరాయుడు,సుదర్శన్ బహుమతులు అందజేశారు.

దొర్నిపాడు: గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం ఆటలు, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి అఖిలాబేగం, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రవిప్రకాశ్ పాల్గొన్నారు.

నంద్యాల(న్యూటౌన్): కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని పీఎస్సీ, కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ, గ్రంథాలయ అధ్యాపకులు డాక్టర్ గంగన్న సూచించారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, పీడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): స్థానిక పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పింగళి సూరన సారస్వత సంఘం అధ్యక్షుడు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని మాట్లాడారు. పింగళి సూరన రచించిన రాఘవ పాండవీయంలోని విశేషాలను సాహిత్య మాధుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు మహమ్మద్‌రఫీ, నాగశేషులు, విజయభాస్కర్, గ్రంథాలయ ఇన్‌చార్జి శ్రీధర్, మనోహర్‌రెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.

చాగలమర్రి: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం లైబ్రేరియన్ రామచంద్రుడు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత తెలుగు అధ్యాపకుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



బహుమతులు పొందిన విద్యార్థులు